దాతల సేవలు స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి

కోడూరు: నిరాశ్రయులైన పేదలను ఆదుకొనేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకొచ్చి సేవలందించడం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మండలంలోని మందపాకల శివారు చింతకోళ్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జీవితాలయం అనాథ వృద్ధాశ్రమ నిర్మాణానికి ఆదివారం రమేష్‌బాబు శంకుస్థాపన చేశారు. జేబీ డబ్ల్యూ ట్రస్ట్ చైర్మన్ ఎస్‌టీ నారాయణరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో రమేష్‌బాబు మాట్లాడారు. సముద్రతీరానికి ఆనుకొని ఉన్న చింతకోళ్ల గ్రామంలో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు జేబీడబ్ల్యూ ట్రస్ట్ ముందుకు రావడం హర్షణీయమని రమేష్‌బాబు అన్నారు. ఆశ్రమ నిర్మాణానికి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. చింతకోళ్ల గ్రామంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, త్వరలోనే పనులను కూడా ప్రారంభిస్తామని రమేష్‌బాబు చెప్పారు. మార్చి నాటికి ఇరాలి–చింతకోళ్ల గ్రామాల మధ్య రహదారిని నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిని కూడా ఏర్పాటు చేసి తాగు నీటి కష్టాలు లేకుండా చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ముందుగా ఆశ్రమ నిర్మాణానికి భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, లెటర్ ఆఫ్ గాస్పెల్ మినిస్ట్రీస్ ప్రతినిధి రాజ్‌మనోహర్ నీలా, ఆశ్రమం ఫౌండర్ గుదే వెంకటేశ్వరమ్మ, స్థల దాతలు దినేష్‌బాబు, ధనుష్, దివ్యసుధ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఐదు సిమెంట్ బల్లలు వితరణ



అవనిగడ్డ: అవనిగడ్డలో పలు ప్రాంతాల్లో శ్రీరామావెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యాం కిశోర్ నాయుడు రూ.20వేలు విలువగల ఐదు సిమెంట్ బల్లలను వితరణ ఇచ్చారు. తన తండ్రి తోట చక్రపాణి జ్ఞాపకార్థం స్థానిక వంతెన సెంటర్, పెట్రోల్ బంక్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం ప్రాంతంలో వీటిని ఆదివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తోట శ్యాంకృష్ణ, గుడివాక శేషుబాబు, యలవర్తి నాంచారయ్య, మోపిదేవి కోటేశ్వరరావు, బచ్చు ఆదినారాయణ, కర్రా ఆదిశేషు పాల్గొన్నారు.

బందరు డీఎస్పీ బదిలీ



కోనేరుసెంటర్: బందరు డీఎస్పీ వై. మాధవరెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బందరు డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న మాధవరెడ్డిని సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. డీజీపీ ఉత్తర్వుల మేరకు మాధవరెడ్డి బందరు డీఎస్పీగా రిలీవ్ కాగా ఆయన స్థానంలో దిశా డీఎస్పీ యు. నాగరాజును బందరు ఇన్‌చార్జ్ డీఎస్పీగా నియమిస్తూ జిల్లా ఎస్పీ పి. జాషువా ఉత్తర్వులు జారీ ఇచ్చారు.

సుబ్బారాయుడి ఆలయంలో కోలాహలం



మోపిదేవి: రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తజనంతో మోపిదేవిలో వేంచేసి ఉన్న వల్లీదేవసేన సుమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానం కోలాహలంగా మారింది. ఏడాది చివరి ఆదివారం సెలవుదినం కావడంతో పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుంచే క్యూలైలన్నీ నిండిపోయాయి. నాగపుట్ట, నాగమల్లి వృక్షం, పొంగళశాల వద్ద భక్తుల రద్దీ ఏర్పడింది. ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఘనంగా గంగానమ్మ జాతర

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం ఎనికేపాడులో శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యుడు రాచమళ్ల శ్రీనివాసరావు, రత్నకుమారి దంపతుల పర్యవేక్షణలో గంగానమ్మకు ఘటం కుండలతో చద్దియ్యాపారం (సద్దన్నం) నిర్వహించారు. ఘటం కుండలతో గ్రామంలో పర్యటించి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమాలల్లో రజక సంఘం అధ్యక్షుడు రాచమళ్ల అంజయ్య పాల్గొన్నారు.

ముగ్గురు పందెం రాయుళ్ల అరెస్ట్

తోట్లవల్లూరు: కోడి పందేల శిబిరంపై పోలీసులు దాడి జరిపిన ఘటన మండలంలోని గురివింద పల్లిలో ఆదివారం జరిగింది. స్థానిక కృష్ణానది తీరంలో నిర్వహిస్తున్న కోడిపందేలపై దాడి జరిపి ముగ్గురు పందెం రాయుళ్లను, ఒక కోడి పుంజు, రూ.850 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలిపారు.

2024 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ఎస్.వి.ఎస్. ఈశ్వరరావు
ఇన్స్పెక్టర్, లీగల్ మెట్రాలజీ, మచిలీపట్నం

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
Happy New Year 2024
కిరాణా వర్తక సంఘం
మచిలీపట్నం, కృష్ణాజిల్లా

2024 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ఆర్. రామచంద్రశేఖరరావు
సబ్‌రిజిస్ట్రార్, పెడన
మరియు సిబ్బంది
పెడన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

దస్తావేజు లేఖర్ల సంఘం, మచిలీపట్నం

శ్యామ్ గోల్డ్ కవరింగ్ వర్క్స్
సెల్: 98851 47979, 98494 30029

యశశ్రీ
మెయిన్ రోడ్, మచిలీపట్నం. ఫోన్: 08672-226661
బ్రాంచ్: గుడివాడ. ఫోన్: 08674-243589

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
2024 Happy New Year
జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం
మచిలీపట్నం

2024 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
వై. సూర్యభాస్కరరావు
జిల్లా ఆడిట్ ఆఫీసర్
స్టేట్ ఆడిట్, కృష్ణాజిల్లా, మచిలీపట్నం

2024 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
బండి రామకృష్ణ
జనసేన పార్టీ మచిలీపట్నం

NOH :1264, మచిలీపట్నం

2024 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
తిరుమలశెట్టి శ్రీనివాసరావు
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మచిలీపట్నం

2024 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
జలవనరులశాఖ కార్యాలయం
మచిలీపట్నం, కృష్ణాజిల్లా

2024 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
రవాణాశాఖ యూనిట్ కార్యాలయం
మచిలీపట్నం

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
గోల్డ్ ప్రిన్స్
జ్యూయల్ ఇండస్ట్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
08672-250068
95023 83680
హోల్‌సేల్ & రిటైల్‌గా లభించును

పెడన సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...
HAPPY NEW YEAR 2024
ఎం.డి. హబీబ్‌బాషా
సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పెడన
మరియు పోలీస్ సిబ్బంది పెడన సర్కిల్

2024 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ఎం. భాస్కరరావు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, A.P.C.P.D.C.L. మచిలీపట్నం
మరియు విద్యుత్‌శాఖ సిబ్బంది A.P.C.P.D.C.L. మచిలీపట్నం

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు 2024
Placement Success For the Academic Year 2022-2023
173 Placed in MNCs
EAMCET CODE SVET
COURSES OFFERED
SRI VASAVI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
AUTONOMOUS
NAAC
NBA NATIONAL BOARD of ACCREDITATION




కనులపండువగా అయ్యప్ప పడిపూజ

కోడూరు: మండలంలోని లింగారెడ్డిపాలెం గ్రామంలో అయ్యప్ప పడిపూజను శనివారం రాత్రి కనులపండువగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బచ్చు వెంకటపున్నయ్య, రమణ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో పడిపూజను నిర్వహించారు. అయ్యప్ప దేవాలయ ప్రధానార్చకుడు కోమ్మూరి శ్రీనివాసశర్మ మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు చేసి పడిహారతిని వెలిగించారు. అరటిదొొన్నెలతో చేసిన గణపతి, అయ్యప్ప, కుమారస్వామి మందిరాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మోర్తోటకు చెందిన గౌరీశంకర్ గురుస్వామి బృందం ఆలపించిన అయ్యప్ప సంకీర్తనలు అలరించాయి.

అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో..

బంటుమిల్లి: స్థానిక రామాలయంలో ఆదివారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ వైభవంగా నిర్వహించారు. కైకలూరుకు చెందిన గురుస్వామి హరిబోల్ స్వామివారి పూజలు నిర్వహించారు. స్థానిక గురుస్వామి, అన్నదాన శిబిరం నిర్వాహకులు కొల్లా రాంబాబు గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పడిపూజలో గాంధీనగర్‌కు చెందిన భజన బృందం ఆలపించిన భక్తి పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ పూజ కార్యక్రమంలో బంటుమల్లి, కృత్తివెన్ను మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన అయ్యప్పలు, భవానీలు పాల్గొన్నారు.



బంటుమిల్లి రామాలయంలో అయ్యప్ప పడిపూజ చేస్తున్న భక్తులు



పూజలో పాల్గొన్న భక్తులు

అక్రమ మద్యం పట్టివేత

ఘంటసాల(అవనిగడ్డ): ఘంటసాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు ఎస్‌ఐ కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో మద్యం వివరాలు వెల్లడించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు ఘంటసాలలో దాడిచేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వారి వద్ద నుంచి రూ.16,070 విలువగల 115 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. ఎవరన్నా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చల్లపల్లి సీఐ సీహెచ్ నాగప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా అక్రమ మద్యంను పట్టుకున్న ఎస్‌ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ పద్మారావు, పలువురు కానిస్టేబుల్స్‌ని సీఐ అభినందించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు..

పెదకళ్లేపల్లి(మోపిదేవి): అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ కేవీవీ సత్యనారాయణ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో చల్లపల్లి సీఐ నాగప్రసాద్ పర్యవేక్షణలో ఎస్‌ఐ సత్యనారాయణ తమ పోలీస్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని పట్టుకున్నారు. మండల పరిధిలో పెదకళ్లేపల్లి, వెంకటాపురం గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 3,940లు విలువైన 28 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

30 యాక్ట్ అమలు..

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు అమల్లో ఉన్నట్లు మోపిదేవి ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు. పట్టణ, ముఖ్య ప్రాంతాల్లో అర్ధరాత్రి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, వేడుకలను ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.

వైభవంగా ధనుర్మాసం పూజలు

పామర్రు: ధనుర్మాసం ఈ ఏడాది చివరి రోజు ఆదివారం పురస్కరించుకుని పలు వైష్ణవ ఆలయాలలో ధనుర్మాసం పూజలను వైభవంగా నిర్వహించారు. పామర్రులోని విష్ణాలయంలో గోదాదేవి రంగనాథ స్వామివార్లకు విశేషంగా అభిషేకాలను చేసి పంచామృతాలతో నవరసాలతో స్నపనలు నిర్వహించారు. అనంతరం స్వామికి శత సహస్ర నామాలతో ప్రత్యేకంగా పూజలు చేశారు. జమీదగ్గుమిల్లిలోని శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథ స్వాముల చిత్ర పటాలకు, విగ్రహాలకు పూజలు చేశారు.





ఘనంగా పైడమ్మ జాతర మహోత్సవాలు



పెడన: పట్టణంలో వేంచేసి ఉన్న పైడమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో శిడిబండ్లను కట్టి పసుపు, గులామ్‌లు జల్లుకుంటూ కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకుని మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనం కల్పించడంతో భక్తులు బారులు తీరారు. ఉదయం ఆరు నుంచి పది వరకు ఉచిత దర్శనం, ఉదయం పది గంటల తరువాత టికెట్ రూ.10, రూ.25 కేటాయించడంతో భక్తులు ఆయా లైన్లలో క్యూ కట్టారు. ఆలయ కమిటీ వారితో పాటు దేవదాయశాఖ ఈవో మోహనరావు తదితరులు పర్యవేక్షించారు. పెడన మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి, ప్రసాద్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. శిడిబండ్ల హడావుడి అధికం కావడంతో పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సీఐ హబీబ్‌బాషా ఆధ్వర్యంలో ఎస్‌ఐ-1, 2లు రవిచంద్ర కుమార్, హనుమంతరావు ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

అగ్నిప్రమాద బాధితులకు పరామర్శ



మచిలీపట్నంటౌన్: నగరంలోని 32వ డివిజన్ చింతగుంటపాలెం మంచినీటి కాలువ సమీపంలో అగ్నిప్రమాద బాధితులను వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆదివారం పరామర్శించారు. ఆ ప్రాంతానికి చెందిన పుట్టి బాబూరావు పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా ఆహుతైంది. విషయం తెలుసుకున్న పేర్ని కిట్టు బాధితులను పరామర్శించారు. పేర్ని కిట్టుతో పాటు ఆ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ చింతా మౌనిక, పార్టీ నాయకులు బాబూరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



కోడూరు: మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలో నూతన సీసీ రహదారి నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. గ్రామంలోని శివాలయానికి వెళ్లే రహదారికి అధ్వానంగా ఉండడంతో గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్‌ఆర్ఈజీఎస్ ద్వారా కేటాయించిన రూ.5.80లక్షల నిధులతో 244 మీటర్ల మేర నూతన సీసీ రోడ్డును నిర్మించేందుకు పనులకు శ్రీకారం చుట్టారు. ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి ఈ పనులను ప్రారంభించారు. రహదారి నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఎంపీపీ సూచించారు. వైఎస్సార్ సీపీ జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, సర్పంచి కొప్పనాతి శేషుబాబు, గ్రామ కన్వీనర్ తోట దుర్గారావు, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి తండు రమేష్, నేతలు కొప్పనాతి నాంచారయ్య, ధూళిపూడి వెంకటేశ్వరరావు, తండు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




















క్లుప్తంగా

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు


పేర్ని నాని

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి, బందరు శాసనసభ్యుడు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించుకుని ఆశయ సాధన కోసం ముందుకు సాగాలన్నారు. జీవితం పట్ల సరైన దృక్పథం, సంకల్ప బలం ఉంటే లక్ష్య సాధనలో సఫలీకృతులవుతారని పేర్ని నాని అన్నారు. జిల్లా ప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

సంతోషంగా జరుపుకోండి

కోనేరుసెంటర్: మచిలీపట్నం నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కొత్త సంవత్సరం ప్రతి విషయంలోనూ విజయాలను అందించాలని ఆకాంక్షించారు. వేడుకలను ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా జరుపుకోవాలని సూచించారు.

ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం



చల్లపల్లి: ఆర్థిక సంఘం నిధులతో విస్తృత అభివృద్ధి పనులు చేస్తున్నట్లు సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి తెలిపారు. ఆదివారం స్థానిక గంగులవారిపాలెంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.40 లక్షలతో 41 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, పంచాయతీ ఈఓ పేర్ని మాధవేంద్రరావు, కోట సత్యం, బలే మధుర మీనాక్షి పాల్గొన్నారు.

చెరకులోడు ట్రాక్టర్ పల్టీ



తోట్లవల్లూరు: చెరకులోడు ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిన ఘటన తోట్లవల్లూరు సమీపంలో జరిగింది. తోట్లవల్లూరు వైపు నుంచి ఉయ్యూరు కేసీపీ చక్కెర కర్మాగారానికి చెరకు లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ఆదివారం సాయంత్రం బందరు కాలువ వంతెన దిగే క్రమంలో ప్రమాదవశాత్తు పల్టీ కొట్టింది. దీంతో ఉయ్యూరు–తోట్లవల్లూరు మధ్య వాహనాల రాకపోకలకు కొద్ది సేపు అంతరాయం కలిగింది. అధిక లోడుతో చెరకును ట్రాక్టర్లు రవాణ చేయటం వలనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. రవాణ, పోలీసు అధికారులు స్పందించి అధిక లోడును రవాణ చేసే వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కానూరులో వృద్ధుడు అదృశ్యం

పెనమలూరు: కానూరులో వృద్ధుడు అదృశ్యం అవ్వడంతో పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టి.రామారావు తెలిపిన వివరాల ప్రకారం కానూరు సనత్‌నగర్ రామాలయం వీధిలో కర్రి పద్మావతి భర్త వేణుగోపాలరావు(60)తో ఉంటుంది. భర్త కార్పెంటర్ పనులు చేస్తాడు. కాగా అక్టోబర్ నెలలో భర్త ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అతనికి బయట పనులు ఉంటే పనికి వెళ్లి 15 రోజుల వరకు తిరిగిరాడు. దీంతో భర్త పని ముగించుకుని ఇంటికి వస్తాడని భార్య పద్మావతి అనుకుంది. అయితే భర్త రాకపోవడంతో అతనికి ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వస్తుంది. దీంతో పద్మావతి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

మైనేని జీవితం అందరికీ ఆదర్శం



పెనమలూరు: కంకిపాడు నియోజకవర్గానికి రెండు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన మైనేని లక్ష్మణస్వామి జీవితం అందరికీ ఆదర్శమని సీపీఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ అన్నారు. ఇటీవల మరణించిన విద్యావేత్త, లక్ష్మణస్వామి సతీమణి మైనేని జయప్రద సంస్మరణ సభ కానూరు ఆహ్వానం కల్యాణ మండపంలో ఆదివారం జరిగింది. నారాయణ మాట్లాడుతూ జయప్రద జిల్లాలో ఉత్తమ సైన్స్ అధ్యాపకురాలిగా బాధ్యతలు నిర్వహించి ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, మహిళా సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు అక్కినేని వనజ, నేతలు పాల్గొన్నారు.

‘గడప గడపకు’ అభివృద్ధి తోరణం

అవనిగడ్డలో గడప గడపకు మన ప్రభుత్వ పరిపూర్ణం

- నియోజకవర్గంలో 93,417 గృహాలను సందర్శించిన ఎమ్మెల్యే సింహాద్రి
- కృష్ణాజిల్లాలో నూరుశాతం పూర్తి చేసుకున్న తొలి నియోజకవర్గం
- 315 రోజుల పాటు పాదయాత్ర
- 77 సచివాలయాల్లో రూ.15.40 కోట్ల నిధులతో పనులు


నాగాయలంకలోని ఎదురుమొండిలో చివరిరోజు కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి

అవనిగడ్డ: నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయ్యింది. జిల్లాలో నూరుశాతం పూర్తి చేసుకున్న తొలి నియోజకవర్గంగా అవనిగడ్డ నిలిచింది. ఎక్కడా వివాదం లేకుండా స్థానిక శాసనసభ్యుడు సింహాద్రి రమేష్‌బాబు అన్నీ తానై ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

నిరంతరాయంగా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గత ఏడాది మే 11వ తేదీన అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలులంకలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత శుక్రవారం నాగాయలంక మండలం ఎదురుమొండిలో ఈ కార్యక్రమాన్ని ముగించారు. 315 రోజుల పాటు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని 77 సచివాలయాల్లో 93,417 గృహాలను ఎమ్మెల్యే సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరించి వారికి బుక్‌లెట్స్‌ని అందించారు. ఈ సందర్భంగా కొంతమంది తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సావధానంగా విని వాటిని పరిష్కరించేలా చేశారు.

వివాదాలకు తావులేకుండా..

కొన్నిగ్రామాల్లో చేపట్టిన గడపగడపకు కార్యక్రమంలో జనసేన, టీడీపీకి చెందిన కొంతమంది కావాలని వివాదాలు కలిగించేందుకు ప్రయత్నించగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు వాటిని ఎంతో చాకచక్యంగా ఎదుర్కొన్నారు. పార్టీలోని ఇతర నాయకులు ఎవరూ మాట్లాడకుండా అన్నింటికీ తానే సమాధానం చెప్పి వివాదాలకు తావు లేకుండా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఎమ్మెల్యే తనయుడు సింహాద్రి వికాస్ కూడా ఎమ్మెల్యే సింహాద్రితో కలసి పలు గ్రామాల్లో పర్యటించారు.


కోడూరు మండలం విశ్వనాథపల్లిలో ‘గడప గడపకు’ నిధులతో నిర్మించిన రోడ్డు

అందరినీ కలుసుకోగలిగా..



జిల్లాలోనే ఎక్కువ మండలాలు, ఎక్కువ పంచాయితీలు ఉన్న నియోజకవర్గం మాది. ప్రతి గడపకు తిరిగి అందరినీ కలుసుకునే గొప్ప అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలిగింది. ప్రతి సచివాలయానికి మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయించాలనుకున్నా. అందుకే ఎన్ని పని ఒత్తిళ్లు ఎదురైనా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశా.

– సింహాద్రి రమేష్‌బాబు, ఎమ్మెల్యే

విస్తృతంగా అభివృద్ధి పనులు..

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి పనులకు ప్రతి సచివాలయానికి రూ.20లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తేనే నిధులు ఖర్చు చేసేందుకు అవకాశం ఉంటుంది. నియోజకవర్గంలోని 77 సచివాలయాల్లో రూ.15.40 కోట్లను ఎమ్మెల్యే సింహాద్రి పలు అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టేలా చేశారు. ఈ నిధులతో ఎన్నో ఏళ్లుగా ఉన్న రహదారులు, తాగునీటి పైపులైన్, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు వంటి పనులు పూర్తి చేయించారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుక



మచిలీపట్నం టౌన్: నగర ప్రజలు 2024 నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా ఆదివారం రాత్రి జరుపుకున్నారు. కేకులు కట్ చేసి కేరింతలు కొడుతూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ సందడి చేశారు. నగరంలోని రేవతి సెంటర్లో వైఎస్సార్ సీపీ అభిమాని ఏ విష్ణు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా బిర్యాని ప్యాకెట్లను అందజేశారు. 49వ డివిజన్ పరిధిలోని పంబలగూడెం వైఎస్సార్ విగ్రహం సెంటర్‌లోను, 51 డివిజన్ కేంద్రీయ విద్యాలయం సెంటర్, బలరామునిపేట, ఐదు రోడ్ల సెంటర్, నవీన్ మెటల్ కాలనీ, రైలుపేటలోని బేతేలు ప్రార్థన మందిరంలో కేకులను కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నగరంలోని పలు చర్చిలకు వెళ్లిన పేర్నికిట్టు ప్రార్థనలో పాల్గొని క్రైస్తవులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు పల్లి శేఖర్, రాటాలమ్మ, కోఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జక్కుల ఆనంద బాబు(జానీ), వైఎస్సార్ సీపీ నాయకులు బందెల థామస్ నోబుల్, బూరగ రామారావు, షేక్ మహమ్మద్ సాహెబ్, గాజుల భగవాన్, పాల సాయి తదితరులు పాల్గొన్నారు.

ఊరంతా న్యూ ఇయర్ సందడి

మచిలీపట్నంటౌన్: నూతన సంవత్సరం వేడుకలు సోమవారం నిర్వహించుకునేందుకు నగర ప్రజలు సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం ప్రముఖులకు బొకేలు, పండ్లు అందజేసేందుకు, గృహాల ముందు రంగురంగుల ముగ్గులు వేసేందుకు అవసరమైన పూలు, పండ్లు, రంగులు కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు తరలివచ్చారు. నగరంలోని ప్రధాన రహదారి వెంబడి ఏర్పాటు చేసిన దుకాణాలకు వచ్చి వీటిని కొనుగోలు చేశారు. నగరంలోని ప్రధాన రహదారి కొనుగోలుదారులతో కిక్కిరిసింది. అలాగే బిర్యానిలు, కేక్‌లు, స్వీట్లు అమ్మకాలు సాగించేందుకు వ్యాపారులు ప్రధాన రహదారి వెంబడి ప్రత్యేక టెంట్లు వేశారు.


దుకాణాల్లో అమ్మకానికి సిద్ధంగా పలు రకాల పండ్లు, రంగులు

వ్యాపార కేంద్రాల కళకళ..

బంటుమిల్లి: నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన వ్యాపార కేంద్రాలతో పలు కూడళ్లలో సందడి నెలకొంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కూడళ్ల వద్ద బిరియాని సెంటర్లు, కేక్‌ల అమ్మకాలు, పూల దండలు, పళ్ల దుకాణాల వద్ద కొనుగోలు దారుల వాహనాల వెలుగులు, హారన్లతో కూడళ్లు సందడిగా మారాయి. స్థానిక అంబేడ్కర్ సెంటర్, పాత బస్టాండు, గాంధీబొమ్మ సెంటర్లలో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో స్వయంగా ఎస్ఐ ఏ. పైడిబాబు సిబ్బందితో కలసి ట్రాఫిక్ సమస్య పరిష్కరించారు. ఎన్నికల సంవత్సరం కావడంతో రాజకీయ పార్టీల అభిమానులు తమ నాయకుల ఫొటోలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ పలు కూడళ్ల వద్ద పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన బ్యానర్లు ఆకర్షిస్తున్నాయి.

కోడూరు ‘న్యూ’ జోష్..

కోడూరు: గ్రామాల్లో న్యూ ఇయర్ జోష్ నెలకొంది. 2024 సంవత్సరానికి స్వాగతం పలికేందుకు యువత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు. ఆదివారం సెలవుదినం అయినప్పటికీ పలు కళాశాలలు, పాఠశాలల్లో ముందస్తుగా న్యూ ఇయర్ కేక్‌లు కట్ చేసి విద్యార్థులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కోడూరు ప్రధాన సెంటర్‌లో బేకరీలతో పాటు పలు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి కేక్‌లు, స్వీట్ల విక్రయించారు. వంతెన సెంటర్ నుంచి ప్రధాన సెంటర్ వరకు పెద్దఎత్తున బిర్యాని పాయింట్లు వెలిశాయి. మహిళలు తమ ఇళ్ల ముంగిళ్ల రంగవల్లులు తీర్చిదిద్ది నూతన సంవత్సరానికి ఘనస్వాగతం పలికారు. ఏవిధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో సిబ్బంది లౌడ్‌స్పీకర్లతో ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఉత్సాహంగా కొత్త వత్సరానికి ఆహ్వానం

చల్లపల్లి: ప్రజలందరూ నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. కోటి ఆశలతో వేల కోరికలతో నూతన సంవత్సరంలో సుందర స్వప్నాలు సాకారం చేసుకోవాలనే ఆత్మ విశ్వాసంతో కొత్త సంవత్సరంలో అడుగు పెట్టారు. 2024 సంవత్సరం రాకను పురస్కరించుకుని చల్లపల్లిలో పురవీధులు కోలాహలంగా మారిపోయాయి. స్వీట్స్, కేక్, పండ్లు, పూల దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడాయి. బిర్యానీ ఘుమఘుమలతో యువత సందడి చేశారు. ప్రజలంతా అర్ధరాత్రి 12 గంటలకు కేరింతలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.


దుకాణాల్లో అమ్మకానికి సిద్ధంగా పలు రకాల పండ్లు, రంగులు


చల్లపల్లిలో కేక్‌లు కొనుగోలు చేస్తున్న ప్రజలు

వైఎస్సార్ సీపీ క్లస్టర్ కమిటీల నియామకం

చిలకలపూడి(మచిలీపట్నం): మచిలీపట్నం నియోజకవర్గానికి సంబంధించి మచిలీపట్నం నగరంతో పాటు మండల క్లస్టర్ కమిటీలను నియమించినట్లు ఆదివారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. మచిలీపట్నం నగర క్లస్టర్ –1 కమిటీకి అధ్యక్షుడిగా మేకల సుధాకర్‌బాబు (సుబ్బన్న), ఉపాధ్యక్షులుగా సంకు శ్రీనివాసరావు, పిండి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శులుగా వీరంకి వెంకటేశ్వరరావు, మొహమ్మద్ ముస్తఫా, ఎల్లె రమణ, కోశాధికారిగా పల్లపోతు నాగప్రవీలతో పాటు ఆరుగురు కార్యదర్శులు, తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.

- మచిలీపట్నం నగర క్లస్టర్ –2 కమిటీకి అధ్యక్షుడిగా కె. జవహర్‌లాల్ నెహ్రూ (బున్ని), ఉపాధ్యక్షులుగా నీలపాల ఫణి, చలమలశెట్టి గాంధీ, ప్రధాన కార్యదర్శులుగా ఎ. శ్రీనివాసరావు, ఎ. రామకృష్ణారావు, బి. రాజగోపాలాచారి, కోశాధికారిగా జి. సాయిశరణ్‌తో పాటు ఆరుగురు కార్యదర్శులు, తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.
- మచిలీపట్నం నగర క్లస్టర్–3 కమిటీకి అధ్యక్షుడిగా గూడవల్లి నాగరాజు, ఉపాధ్యక్షులుగా మేకా సుబ్రహ్మణ్యం, తోట రాము, ప్రధాన కార్యదర్శులుగా మాగంటి అనిల్‌కుమార్, అరవా లక్ష్మణకుమార్, మురారి సముద్రయ్య, కోశాధికారిగా అనిశెట్టి చలపతిరావుతో పాటు ఆరుగురు కార్యదర్శులు, తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.
- మచిలీపట్నం మండల క్లస్టర్ –1 కమిటీకి అధ్యక్షుడిగా వాలిశెట్టి రవిశంకర్, ఉపాధ్యక్షులుగా బెజవాడ శ్రీనివాసరావు, తోట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులుగా బోయిన పూర్ణ, మట్టా మోహననాంచారయ్య, చక్కా వెంకటకృష్ణారావు, కోశాధికారిగా అజయ్‌తో పాటు ఆరుగురు కార్యదర్శులు, ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.
- మచిలీపట్నం మండలం క్లస్టర్–2 కమిటీకి అధ్యక్షుడిగా శొంఠి ఫరీద్, ఉపాధ్యక్షులుగా అర్జా శంకర్, అంగడాల ఫణికుమార్, ప్రధాన కార్యదర్శులుగా మోకా దుర్గారావు, గంగేయుడు, తలుపుల లక్ష్మణకుమార్‌తో పాటు ఆరుగురు కార్యదర్శులు, తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.

పెడన నియోజకవర్గం..

పెడన మండల క్లస్టర్ కమిటీ అధ్యక్షుడిగా కొండవీటి నాగబాబు, ఉపాధ్యక్షులుగా జన్ను నాగమల్లేశ్వరరావు, ఉచ్చుల భాస్కరరావు, ప్రధాన కార్యదర్శులుగా పి. సాంబశివరావు, లోయ ఆంజనేయులు, ఆర్. వెంకటేశ్వరరావు, కోశాధికారిగా కట్టా పైడియ్యతో పాటు ఆరుగురు కార్యదర్శులు, ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.

- పెడన పట్టణ క్లస్టర్ కమిటీకి అధ్యక్షుడిగా బండారు మల్లిఖార్జునరావు, ఉపాధ్యక్షులుగా కోడూరు శ్రీనివాసరావు, కారుపర్తి హరి, ప్రధాన కార్యదర్శులుగా మతీన్‌ఖాన్, మట్టా కుమార్, పోతార్లంక సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా సోము వెంకటరత్నంతో పాటు ఆరుగురు కార్యదర్శులు, ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.
- బంటుమిల్లి మండల క్లస్టర్ కమిటీకి అధ్యక్షుడిగా సుజ్ఞానం మహేష్, ఉపాధ్యక్షులుగా పల్లికొండ శివ, ఎండీ కమాల్‌బాషా, ప్రధాన కార్యదర్శులుగా గౌరిశెట్టి కొండలరావు, వెంట్రపాటి నాగేశ్వరరావు, గూడవల్లి రామ్మోహనరావు, కోశాధికారిగా పాము పుష్పతో పాటు ఆరుగురు కార్యదర్శులు, ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.
- గూడూరు మండల క్లస్టర్ కమిటీకి అధ్యక్షుడిగా పర్ణం మహాలక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా పేరం వెంకటేశ్వరరావు, వేము ఆనందబాబు, ప్రధాన కార్యదర్శులుగా అందే వెంకయ్యనాయుడు, మునిపల్లి వెంకటేశ్వరరావు, వై. వెంకటయ్య, కోశాధికారిగా కె. వెంకటరెడ్డికుమార్‌తో పాటు ఆరుగురు కార్యదర్శులు, తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.
- కృత్తివెన్ను మండల క్లస్టర్ కమిటీకి అధ్యక్షుడిగా వైదాని వెంకటరాజు, ఉపాధ్యక్షులుగా అర్జంపూడి సోమేశ్వరరావు, దాసరి నరసింహారావు, ప్రధాన కార్యదర్శులుగా పెదశింగు ఉమామహేశ్వరరావు, మోకా శ్రీనివాసరావు, తలారి జాన్‌సందరావు, కోశాధికారిగా బసవ దుర్గారావుతో పాటు ఆరుగురు కార్యదర్శులు, ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.

గ్రంథాలయంలో అందుబాటులోకి కంప్యూటర్లు


ఇంటర్‌నెట్ సేవలను ప్రారంభిస్తున్న రోటేరియన్లు

గన్నవరం: స్థానిక ప్రథమశ్రేణి గ్రంథాలయంలో దాతలు అందజేసిన కంప్యూటర్లను ఆదివారం వినియోగంలోకి తీసుకువచ్చారు. రోటేరియన్ జాస్తి వెంకటకృష్ణారావు ఇటీవల గ్రంథాలయానికి రెండు కంప్యూటర్లను బహుకరించారు. విద్యార్థులు, పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వినియోగించుకునే విధంగా ఈ కంప్యూటర్లను అందుబాటులో ఉంచారు. వీటికి రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు చిమట రామారావు సౌజన్యంతో ఇంటర్‌నేట్ సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్రా సీతారామారావు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. గ్రంథాలయంలోని పుస్తక సంపదతో పాటు సదుపాయలను పాఠకులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు జాస్తి విజయ భూషణ్‌కుమార్, విశ్రాంత అధ్యాపకుడు గన్నె వెంకట్రావు, టీఎస్ఆర్కే ప్రసాద్, గ్రంథాలయ ఇన్‌చార్జ్ డి.బాబురావు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

పమిడిముక్కల: లయన్స్ క్లబ్ ఆఫ్ కపిలేశ్వరపురం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఇంటర్నేషనల్ లయన్స్ వ్యవస్థాపకుడు ఎల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా ప్రవాసాంధ్రురాలు డాక్టర్ మాధవి వితరణతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లయన్స్ ట్రెజరర్ చిగురుపాటి జగదీష్ తెలిపారు. త్వరలో గ్రామంలో ఏకాత్మ గోశాల అనే పేరుతో సేవా సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు కార్యదర్శి తుమ్మల గంగాధరరావు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కడియాల ప్రకాశరావు, తుమ్మల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లాయర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



గుడివాడ టౌన్: కృష్ణా జిల్లా, గుడివాడలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ 2024 క్యాలెండర్ ఆదివారం ఆవిష్కరించారు. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ చేతుల మీదుగా ఈ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో జస్టిస్ దేవానంద్ మాట్లాడుతూ.. న్యాయవాదులు తమ వృత్తికే పరిమితం కాకుండా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే అంశాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. విద్య, వైద్య రంగాల్లో సైతం న్యాయవాదుల ప్రమేయం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.శాంతికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యుడు గంటా సురేష్‌బాబు, సభ్యులు పాల్గొన్నారు.

కాపు కమ్యూనిటీ భవనానికి ఎంపీ లాడ్స్ నిధులు


కమ్యూనిటీ భవనానికి రూ.50 లక్షల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎంపీ బాలశౌరి

హనుమాన్‌జంక్షన్ రూరల్: హనుమాన్‌జంక్షన్‌లో నిర్మిస్తున్న కాపు కమ్యూనిటీ భవనానికి మచిలీపట్నం లోక్‌సభ సభ్యుడు వల్లభనేని బాలశౌరి రూ. 50 లక్షలు ఎంపీ లాడ్స్ నిధులు కేటాయించారు. విజయవాడలోని ఎంపీ బాలశౌరి నివాసంలో ఆదివారం ఏపీ నాటక అకాడమీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ ఆధ్వర్యంలో పలువురు కాపు నాయకులు ఎంపీని కలిశారు. ఈ సందర్భంగా కాపు కమ్యూనిటీ భవనానికి రూ. 50 లక్షల ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు పత్రాన్ని ఆయన అందించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షలు మంజూరు చేయగా, దీనికి అదనంగా ఎంపీ బాలశౌరి మరో రూ.50 లక్షలు కేటాయించారు. అంతేకాక కమ్యూనిటీ హాల్‌కు కావాల్సిన గ్రానైట్ రాళ్లను సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని ఎంపీ ప్రకటించినట్లు నక్కా గాంధీ పేర్కొన్నారు. ఎంపీ బాలశౌరికి కాపు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ బాలశౌరి సూచనల మేరకు కమ్యూనిటీ హాల్‌కు స్వర్గీయ వంగవీటి మోహనరంగా పేరును పెట్టాలని ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి రామాంజనేయులు, కాపు నాయకులు నూకల బాలాజీ, నరహరిశెట్టి బాబురావు, చోడే లక్ష్మణరావు, పల్నాటి రాంబాబు, గంధం రామారావు, కమ్మిలి శ్రీధర్, సముద్రాల రాజాబాబు, వడ్డి గిరి, సురేష్ పాల్గొన్నారు.

బండారుగూడెంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర


బండారుగూడెంలో ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం బండారుగూడెంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సర్పంచ్ వడ్లమూడి అమ్మాజీ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలను అధికారులు తెలిపారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, పీఎం ఆవాస్ యోజన, ప్రకృతి వ్యవసాయం, గ్రామీణ తపాల జీవిత బీమా పథకాలను ఆయా శాఖల అధికారులు ప్రజలకు వివరించారు. గ్రామ సచివాలయం ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన సందేశాన్ని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. వ్యవసాయంలో డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్లమూడి తిరుపతిరావు, ఎంపీటీసీ సభ్యురాలు పరిమి మౌనిక, పంచాయతీ కార్యదర్శి ధారవతు తావరియా పాల్గొన్నారు.

ముగిసిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు


విజేతలైన క్రీడాకారులతో నిర్వాహకులు

గుడివాడ టౌన్: ఏజీకే హైస్కూల్ షటిల్ కోర్టు 7వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిశాయి. డిసెంబర్ 22న ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో ఏ–పూల్ నుంచి 5 జట్లు, బీ–పూల్ నుంచి 9 జట్లు పాల్గొనగా ఏ–పూల్ నుంచి శ్రీకర్, జోసఫ్ టీమ్‌లు విన్నర్లుగా, సతీష్, మధు టీమ్‌లు రన్నర్లుగా నిలిచారు. బీ–పూల్‌లో అమ్మన్నబాబు, కేవీఎల్ శ్రీనాథ్ విన్నర్లుగా, సుధాకర్, శ్రీను టీమ్ రన్నర్లుగా నిలిచారని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు రిఫరీలుగా వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కర్, సతీష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షుడు నీలం ప్రభాకర్, ఈడే శ్రీనివాసరావు పాల్గొన్నారు.